


నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
శుక్రవారం 10, నవంబర్ 2023 పేజీలు: 04

# ప్రజా సేవకురాలు ఝాన్సీరెడ్డి కోడలుగా.. మీ ఆడబిడ్డగా వస్తున్నా..

# గెలిపించండి

- తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్‌కు ఒక్క అవకాశమివ్వండి
- ఐదు సంవత్సరాలలో పాలకుర్తి నీ అభివృద్ధి చేసి చూపిస్తా..
- మీ బతుకులకు భరోసానిస్తా.. కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం
- దగాకోర్ దయాకర్ రావుకు ఓటమి భయం పట్టుకుంది
- హామీలు అమలు చేయని అసమర్థుడికి ఓటుతో బుద్ధి చెప్పండి
- పాలకుర్తి విజయభేరీ సభలో ఎమ్మెల్యే అభ్యర్థిని యశస్విని రెడ్డి
- కాంగ్రెస్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన యశస్విని రెడ్డి
- డప్పు, డోలు వాయిద్యాలతో బతుకమ్మలు, కోలాటాలు ఆటపాటలతో భారీ ర్యాలీ..





పాలకుర్తి,నవంబర్09 (నేటి ఫోకస్ న్యూస్):

తాను ఝాన్సీ రాజేందర్ రెడ్డిల చెర్లపాలెం కోడల్నని తనను చేరదీసి గెలిపించి ఎర్రబెల్లి దయాకర్ రావు ను పర్వ తగిరికి తన్ని తరమి కొట్టాడానికి ప్రజలు సిద్ధంగా ఉండాలని పాలకుర్తి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిని ఝాన్సీ యశస్విని రెడ్డి (మామిడాల) అన్నారు. గురువారం కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పాలకుర్తి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డితో కలిసి భారీ జన సందోహం మధ్యన బయలుదేరి ఎ ళ్లి నామినేషన్ దాఖలు చేశారు. పాలకుర్తిలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ విజయ భేరీ బహిరంగ సభలో యశస్విని రెడ్డి మాట్లాడుతూ.. గత పది సంవత్సరాల నుండి రాష్ట్రాన్ని కెసిఆ ర్ కుటుంబం, గత 15 సంవత్సరాల నుండి పాలకుర్తి నియోజకవర్గాన్ని ఎర్రబెల్లి దయాకర్ రావు దోచుకుంటున్నారు.

రాష్ట్రంలో నయా నిజాం కేసిఆర్‌ను పాల కుర్తిలో దగా కోర్ దయాకర్ రావుని తరిమికొట్టేరోజు దగ్గర్లోనేఉంది. 15 సంవత్సరాల దయాకర్ రావు పాలనలో ఒక ప్రభుత్వ డిగ్రీకళాశాల గాని, జూనియర్ కళాశాల గాని అమలు చేయలేని అసమర్థుడు దయాకర్ రావు అని దుయ్యబట్టారు. పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా, ఝాన్సీరెడ్డి కోడలుగా, మీ అందరి ఆడబిడ్డగా మీ ముందుకు వస్తున్నాను. నన్ను ఆశీర్వదించి మిగతా 2లో..

---

# నువ్వొక బ్రోకర్..

## రేవంత్‌పై మండిపడ్డ మంత్రి ఎర్రబెల్లి



పాలకుర్తి/ నేటి ఫోకస్‌న్యూస్/ నవంబర్ 09:

టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డిపై మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ధ్వజమెత్తారు. రేవంత్ రెడ్డి.. నువ్వొక బ్రోకర్‌వి.. జోకర్‌వి అంటూ మండి పడ్డారు. పాలకుర్తి నియోజకవర్గంలో మీడియా తో మాట్లాడిన ఎర్రబెల్లి.. రేవంత్‌రెడ్డిని మిత్ర ద్రోహి, నమ్మక ద్రోహి అని విమర్శించారు. నీ జీవితం ఎలా మొదలైందో.. నీ చరిత్ర ఏంటో తనకు బాగా తెలుసునని చెప్పారు. మీ సోదరు ల్లో ఒకరు కానిస్టేబుల్.. ఇంకొకరు అటెండె ర్.. నువ్వేమో అడ్వర్టయిజ్‌మెంట్ పోస్టర్లు వేసుకునే వాడివి.. మిగతా 2లో..

# ఎర్రబెల్లి వల్లే నేను జైలుకెళ్లా

- మీ ఓటు ద్వారా బుద్ధిచెప్పాలి: రేవంత్ రెడ్డి (టీపీసీసీ చీఫ్)
- రేవంత్ ఐటమ్ సాంగ్ లాంటోడు..
- టీపీసీసీ చీఫ్‌కు మంత్రి ఎర్రబెల్లి కౌంటర్





2

# ప్రజా సేవకురాలు ఝాన్సీరెడ్డి కోడలుగా.. మీ ఆడబిడ్డగా వస్తున్నా..

# గెలిపించండి





(మొదటిపేజీ తరువాయి..)

ఎమ్మెల్యేగా గెలిపించండి. నా కంఠంలో ప్రాణం ఉన్నంతవరకు మీకోసం పనిచేస్తా. 9 సంవత్సరాలు రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీకి అధికారమిచ్చారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చి న కాంగ్రెస్. పార్టీకి ఒక్క అవకాశం ఇవ్వండి. 9 సంవత్సరాలలో చేయని అభివృద్ధి, ఐదు సంవత్సరాలలో మీకు చేసి చూపిస్తా. ఇదినా ఛాలెంజ్ !! పేదలకు భూములు ఇవ్వా లన్నా , ఇండ్లు కట్టించలన్నా , మన పొలాలకు నీళ్ళు రావాలన్నా , మన బిడ్డలకు ఉద్యోగాలు రావాలన్నా రావాల్సింది కాంగ్రెస్ ప్రభుత్వమేనన్నారు. దళిత బంధు ఇయ్యలే, గిరిజన బంధు ఇయ్యలే, డబల్ బెడ్ రూమ్ ఇయ్యలే, గృహలక్ష్మి ఇయ్యలే.. అన్నీ బంద్ చేసిన బిఆర్ఎస్ సర్కారును కూడా నవంబర్ 30 తేదీన బంద్ చేద్దాం. రాబోయే ఎన్నికల్లో 20 రోజులు మీరు నాకోసం కష్టపడండి, వచ్చే ఐదేళ్లు మీ అభివృద్ధికోసం నేను కష్టపడతా.. నేను ఎమ్మెల్యే గెలిచిన తర్వాత నాకు వచ్చే జీతాన్ని కూడా పాలకుర్తిని యోజకవర్గం ప్రజల అభివృద్ధి కోసమే ఉపయోగి



స్తాను. రాబోయేఎన్ని కల్లో ఈ దగా దయాకర్ రావుని తరిమి కొట్టేందుకు కాంగ్రెస్ పార్టీకార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ గెలుపుకై ఒక సైనికులు లాగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు కాకిరాల హరిప్రసాద్, నెమురుగొమ్ముల వెంగళరావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ ,పాలకుర్తి, దేవరుప్పుల, కొడకండ్ల మండల అధ్యక్షులు గిరగాని కుమార్ గౌడ్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్ ధారావతు సురేష్ నాయక్ పాలకుర్తి మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు బండిపెల్లి మనెమ్మ యువజన నాయకులు రాజేష్ నాయక్ మాదాసు హరీష్ గౌడ్ బైరు భార్గవ్ సీనియర్ నాయకులు పులి గణేష్ గౌడ్, ఎడవల్లి సోమల్లయ్య డాక్టర్ జి వై సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రబెల్లి వల్లే నేను జైలుకెళ్లా..

పాలకుర్తి/ నేటి ఫోకస్‌న్యూస్/ నవంబర్ 09:

అసెంబ్లీ ఎన్నికల వేళ నేతల మధ్య విమర్శలు తారా స్థాయికి చేరాయి. ఈ నేపథ్యంలో తెలంగాణ పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి, మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మధ్య మాటల యుద్ధం నెలకొంది. పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి యశస్విని రెడ్డి నామినేషన్ పురస్కరించుకొని నిర్వహించిన భారీ బహిరంగ సభలో రేవంత్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. మంత్రి ఎర్రబెల్లిపై నిప్పులు చెరిగారు. వచ్చే ఎన్నికల్లో ఈ రావుల పాలన పోవాలంటే ఎర్రబెల్లి దయాకర్ రావును ఓడించాలని రేంత్ పిలుపునిచ్చారు. వచ్చే ఎన్నికల్లో దొరల గడీలను పూడ్చివేద్దామన్నారు. పాలకుర్తి ప్రజల అభ్యున్నతి కోసం ఎన్నారై ఝాన్సీ రెడ్డి అమెరికాలో డబ్బులు పోగుచేసి కృషి చేస్తుంటే.. ఇక్కడ సంపాదించిన వేలకోట్ల అక్రమ సంపాదనను మంత్రి దయాకర్ రావు అమెరికాలో పెట్టుబడులు పెడుతూ దోచుకుంటున్నారని మండిపడ్డారు. 40 ఏళ్ల దయాకర్ రావు రాజకీయంలో అక్రమ సంపాదనలే తప్ప.. ప్రాంత అభివృద్ధికి చేసిందేమీ లేదని విమర్శించారు.

## ఎర్రబెల్లికి బుద్ధి చెప్పాలి: రేవంత్

ఓటుకు నోటు కేసులో తాను జైలుకు పోవడానికి ఎర్రబెల్లినే కారణమని రేవంత్ రెడ్డి తెలిపారు. తెలంగాణలో టీడీపీ బలహీన పడటానికి కూడా దయాకర్ రావునే కారణమని అన్నారు. ఎర్రబెల్లి వెన్నుపోటు పొడిచే వ్యక్తి, నమ్మక ద్రోహి అని మండిపడ్డారు. సీఎం కేసీఆర్, దయాకర్ రావు దొరల పాలనాలో సర్పంచులు ఆత్మహత్యలు చేసుకుంటే ఏ రోజు అడిగిన పరిస్థితి లేదని విమర్శించారు. చెన్నూరు రిజర్వాయర్ కోసం రూ. 360 కోట్ల బడ్జెట్ కేటాయిస్తే, ఎర్రబెల్లి దానిని రూ.7వందల కోట్లకు పెంచి, రూ.350 కోట్లు దోచుకున్న దొంగ అని ధ్వజమెత్తారు. ఓటు ద్వారా పాలకుర్తి ప్రజలు ఆయనకు బుద్ధి చెప్పాలని కోరారు.

## రేవంత్ ఐటమ్ సాంగ్ లాంటోడు: ఎర్రబెల్లి

రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై మంత్రి ఎర్రబెల్లి దయాకరరావు కౌంటర్ ఇచ్చారు. పాలకుర్తి ప్రజలను రేవంత్ రెడ్డి అవమానించారని మండిపడ్డారు. కాంగ్రెస్ సభ దగ్గరకు వచ్చిన వారిని రేవంత్ రెడ్డి కాళ్లతో తన్నాడని విమర్శించారు. పాలకుర్తి ప్రజలు కూడా రేవంత్ రెడ్డిని, కాంగ్రెస్ పార్టీని తన్ని తరిమేయాలని పిలుపునిచ్చారు.

రేవంత్ రెడ్డి ఐటమ్ సాంగ్ లాంటోడని, ఈ విషయం తాను టీడీపీలో ఉన్నప్పుడే చంద్రబాబుతో చెప్పానని పేర్కొన్నారు. చంద్రబాబు కూడా దీనిని అంగీకరించారన్నారు. రేవంత్ రెడ్డి రాజకీయాల్లోకి రాకముందు పేయింటర్గా పనిచేసేవాడని, బ్లాక్ మెయిల్ చేసి ఈ స్థాయికి వచ్చాడని ఎర్రబెల్లి దుయ్యబట్టారు. పది కోట్ల రూపాయలు తీసుకొని ఎమ్మెల్యే టికెట్ ఇచ్చారని బయట రేవంత్ గురించి చర్చించుకుంటున్నారన్నారు. దందాలు, బ్రోకరిజం బంద్ చేయాలని రేవంత్ రెడ్డికి అప్పుడే చెప్పానని తెలిపారు. దయన్న లెక్క నీతి నిజాయితీతో ఉంటే బతకలేవ టుని అప్పుడు రేవంత్ రెడ్డి అన్న సంగతి గుర్తు చేశారు. తాము తెలంగాణ కోసం రాజీనామాలు చేస్తే రేవంత్ రెడ్డి చేయలేదన్న విషయాన్ని ప్రస్తావించారు. పాలకుర్తి ప్రజలు నావెంటే ఉన్నారన్నారు.

# నువ్వొక బ్రోకరవి..



(మొదటిపేజీ తరువాయి..)

డబ్బున్న అమ్మాయిని బోల్తా వేసి పెండ్లి చేసుకున్నావంటూ రేవంత్ రెడ్డి చిట్టా విప్పారు. తనది తాతలు, తండ్రుల నుంచే వేల ఎకరాలు ఉన్న కుటుంబమని.. మొన్ననే 250 ఎకరాలను రామ చంద్ర మిషన్‌కు గిఫ్ట్‌గా ఇచ్చానని తెలిపారు.

రేవంత్ రెడ్డి తన నిజస్వరూపాన్ని మరోసారి బయటపెట్టుకున్నాడని మంత్రి ఎర్రబెల్లి అన్నారు. ఓటుకు నోటు కేసులో దొరికిన దొంగ రేవంత్ రెడ్డి అని.. ఆ నెపాన్ని తనపై నెట్టే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి అన్ని పార్టీలను మోసం చేసి.. నాశనం చేశాడని.. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీని కూడా మోసం చేస్తున్నాడని పేర్కొన్నారు. రేవంత్‌రెడ్డి ఎమ్మెల్యే టికెట్లు అమ్ముకున్నాడని.. అందుకే కాంగ్రెస్ లీడర్లే ఆయన పేరును రేటెంత రెడ్డిగా మార్చారని అన్నారు. రేవంత్ రెడ్డి ఐటెం సాంగ్‌లాంటి వాడని టీడీపీలో ఉన్నప్పుడే చంద్రబాబుకు చెప్పానని తెలిపారు. రేవంత్ రెడ్డి నీది బ్లాక్‌మెయిలింగ్ చరిత్ర కాదా? అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి బెదిరించి భూములు కాజేసుకున్నాడని తెలిపారు.

రేవంత్ రెడ్డి తన నిజస్వరూపాన్ని మరోసారి బయటపెట్టుకున్నాడని మంత్రి ఎర్రబెల్లి అన్నారు. ఓటుకు నోటు కేసులో దొరికిన దొంగ రేవంత్ రెడ్డి అని.. ఆ నెపాన్ని తనపై నెట్టే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి అన్ని పార్టీలను మోసం చేసి.. నాశనం చేశాడని.. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీని కూడా మోసం చేస్తున్నాడని పేర్కొన్నారు. రేవంత్‌రెడ్డి ఎమ్మెల్యే టికెట్లు అమ్ముకున్నాడని.. అందుకే కాంగ్రెస్ లీడర్లే ఆయన పేరును రేటెంత రెడ్డిగా మార్చారని అన్నారు. రేవంత్ రెడ్డి ఐటెం సాంగ్‌లాంటి వాడని టీడీపీలో ఉన్నప్పుడే చంద్రబాబుకు చెప్పానని తెలిపారు. రేవంత్ రెడ్డి నీది బ్లాక్‌మెయిలింగ్ చరిత్ర కాదా? అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి బెదిరించి భూములు కాజేసుకున్నాడని తెలిపారు.

నేను ఓటమి ఎరుగని నాయకుడిని.. సీఎం కేసీఆర్ తర్వాత వరుసగా గెలిచిన నాయకుడిని అని మంత్రి ఎర్రబెల్లి అన్నారు. సొంత నియోజకవర్గంలో నిలబడి గెలవలేక మల్కాజ్‌గిరిలో పోటీ చేశాడని గుర్తు చేశారు. ఓటుకు నోటు కేసులో జైలు నుంచి బయట కొచ్చిన తర్వాత రేవంత్ రెడ్డి తన కాళ్లు మొక్కాడని తెలిపారు. తనలా నీతిగా ఉంటే రాజకీయంగా ఎదగలేరని రేవంత్ రెడ్డి అన్నారని బయటపెట్టారు. పాలకుర్తిలో లీడర్లను కొనేందుకు ప్రయత్నిస్తున్నారని.. తన వెంట ప్రజలు ఉన్నారని చెప్పారు. రేవంత్‌రెడ్డి పాలకుర్తి నియోజకవర్గానికి హెలికాప్టర్‌లో వచ్చాడని.. రోడ్డు మీద వచ్చి ఉంటే తాను చేసిన అభివృద్ధి పనులు కనిపించేవని అన్నారు. హెలికాప్టర్ నుంచి చూసినా కూడా అభివృద్ధి కనిపిస్తుందని అన్నారు. తన జీవితాంతం ప్రజలకు సేవ చేస్తానని స్పష్టం చేశారు.

ఇక పాలకుర్తి నియోజకవర్గం దేవరుప్పుల మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించిన అనంతరం కార్యకర్తల సమన్వయ సమావేశం, గిరిజనుల ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్‌కు ఓటు అడిగే హక్కులేదని అన్నారు. రేవంత్ రెడ్డి ఓ లుచ్చా.. లఫూట్.. బ్లాక్‌మెయిలర్ అని వ్యాఖ్యానించారు. రేవంత్‌రెడ్డిని తన భార్య ముందే చాలాసార్లు తిట్టానని.. మోసాలు ఆపమని కోరానని.. అయినా మారలేదని తెలిపారు. మోసాలు చేయడం రేవంత్ రెడ్డి నైజం అని అన్నారు. రేవంత్ రెడ్డికి అవకాశమిస్తే తెలంగాణ నాశనమైతదని అన్నారు. కాంగ్రెస్ నేతలు ఓట్ల కోసం రెచ్చగొడతారని.. వాళ్ల ప్రలోభాలకు లొంగి బలికాకండి అని కోరారు. ఎన్నికల తర్వాత ఇప్పుడు పాలకుర్తి వచ్చి డ్రామాలు చేస్తున్న వాళ్ల అడ్రస్‌లు కూడా దొరకవని అన్నారు. మీ కష్టసుఖాల్లో పాలు పంచుకుంటున్న తనను మరోసారి ఆశీర్వదించాలని పాలకుర్తి ప్రజలను కోరారు.








# కాంగ్రెస్ అభ్యర్థి చిక్కుడు వంశీకృష్ణ నామినేషన్

- అచ్చంపేట పట్టణంలో భారీ కాంగ్రెస్ ర్యాలీ
- వేలాదిగా కదిలిన కాంగ్రెస్ ప్రభంజనం
- అడుగడుగునా వంశీకృష్ణకు ప్రజలు ఘన స్వాగతం, బ్రహ్మరథం..

**ఉమ్మడి మహబూబ్‌నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్‌న్యూస్)-చారకొండ వెంకటేష్ నవంబర్ 9:**

అచ్చంపేట పట్టణంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ గురువారం నామినేషన్ వేస్తున్నందున నియోజకవర్గ ప్రజలు వేలాదిగా తరలివచ్చి ఘన స్వాగతం పలుకుతూ బ్రహ్మరథం పట్టారు. గురువారం నామినేషన్ సెంటర్లో మూడు నామినేషన్ దాఖలు వేసినట్లు రిటర్నింగ్ అధికారి గోపి రామ్ తెలిపారు. నామినేషన్ వేసి బయటికి వస్తున్న వంశీకృష్ణకు కాంగ్రెస్ పార్టీ వీరాభిమానులు, ముఖ్య నేతలు, కార్యకర్తలు, యువకులు, కాంగ్రెస్ పార్టీ కుటుంబం వివిధ మండలాల నుండి అచ్చంపేటకు చేరుకొని ఆయనకు ఘన స్వాగతం పలికారు. పట్టణంలోని ప్రధాన రహదారి మార్గం వెంట భారీ ర్యాలీతో ఎన్టీఆర్ స్టేడియం నుండి అచ్చంపేట అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. పెద్ద ఎత్తున బాణసంచా పిలుస్తూ సంబరాలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మునిగి తేలారు. అంతకుముందు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. తధానంతరం ర్యాలీకి వచ్చిన అశేష కాంగ్రెస్ అభిమానులను ఉద్దేశించి ప్రసంగంలో మాట్లాడారు. వంశీకృష్ణ మాట్లాడుతూ......... ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నది నిధులు, నియామకలు, ఉద్యోగాల పేరిట స్వరాష్ట్ర సాధించుకోవడం జరిగిందన్నారు. అలాంటిది తెలంగాణ రాష్ట్రంలో దొరల పాలన కొనసాగుతుందని ఆయన విమర్శించారు. ఇక అచ్చంపేటలో ఎమ్మెల్యే ఒక నియంత పలనా కొనసాగిస్తూ, ఎవరిని లెక్క చేయకుండా దుర్మార్గపు ఆలోచనలతో రౌడీ, గుండాల వ్యవహరిస్తున్నారని ఆయన మండిపడ్డారు. నేను డాక్టర్ గుత్తిలో ఉండి వేల మంది ప్రాణాలు కాపాడిన వ్యక్తినన్నారు. ఎక్కడినుండి యూ వచ్చి ఈ ప్రాంతంలో ప్రజల ప్రాణాలతో చెలగాటాలు ఆడుతున్నది నీవు కాదా అని ఘాటుగా ప్రశ్నించారు. వలసవాది చేతిలో మనం మోసపోయామన్నారు. ప్రస్తుతం రానున్న ఎన్నికల్లో నియోజకవర్గ ప్రజలు చేతి గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో నన్ను గెలిపించాలని ఈ సందర్భంగా ఓటరు మహాశయులను కోరారు. అచ్చంపేట గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరవేయడం ఖాయమన్నరు. ఈ కార్యక్రమంలో ముఖ్య నేతలు అడ్వకేట్ రాజేందర్, సీఎం రెడ్డి, మంత్రియా నాయక్, ప్రజా ప్రతినిధులు, ఎంపీపీలు, జడ్పిటిసిలు, పార్టీ ముఖ్య నేతలు, యువకులు, కార్యకర్తలు, మహిళలు వేలాదిగా ర్యాలీలో పాల్గొన్నారు.



## బీఆర్ఎస్ హయాంలోనే
# సంక్షేమ పాలన

### బీఆర్ఎస్ అభ్యర్థి గువ్వల బాలరాజు



**అచ్చంపేట,నేటి ఫోకస్ న్యూస్,నవంబర్ 09**

అచ్చంపేట నియోజక వర్గం వంగూర్ మండలంలో జరిగిన బీఆర్ఎస్ ప్రచార కార్యక్రమంలో గువ్వల బాలరాజు మాట్లాడుతూ తెలంగాణలో బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలోనే ప్రజలకు సంక్షేమ పాలన అందుతుందని గువ్వల బాలరాజు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం మండల పరిధిలోని కొండారెడ్డిపల్లీ గ్రామంలో పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిపక్ష నాయకులు ప్రజలకు సేవ చేస్తున్నామని చెబుతూ ప్రజా ఆరోగ్యంతో దందా చేస్తూ కోట్ల రూపాయలు దోచుకుంటున్నారని విమర్శించారు. రాజకీయాలలో ఉండి ప్రజాసేవ చేసే నాయకుడినే ఎన్నుకోవాలన్నారు. ఇప్పుడు జరుగుతున్న ఎన్నికల్లో అచ్చంపేట బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా నన్ను మరోసారి ఓట్లు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. కారు గుర్తుకు ఓటేయండి - గులాబీ జెండాను గెలిపించండి ప్రజా నాయకుడిని ఎన్నుకోవాలని నినదించారు. గులాబీ శ్రేణులు సీఎం కేసీఆర్ గారి వెంటే ఉన్నారని, హ్యాట్రిక్ విజయంతో గెలిపించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఎంపీపీ భీమమ్మ లాలూ యాదవ్ ,అధ్యక్షుడు కృష్ణారెడ్డి, జిల్లా కో-ఆప్షన్ హమీద్, నాయకులు గణేష్ రావు, నరేందర్ రావు, అరవింద్ రెడ్డి, అంజన్ రెడ్డి, మధుకర్ రెడ్డి, విజయ్ కుమార్ రెడ్డి, తవిటి నాగేష్ ముదిరాజ్, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు అభిమానులు పాల్గొన్నారు.





## రేవంత్ సభకు తరలిన
# కాంగ్రెస్ శ్రేణులు

**పెద్దవంగర, (నేటి ఫోకస్‌న్యూస్ )నవంబర్ 09:**

పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించిన రాష్ట్ర పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి సభకు, కాంగ్రెస్ అభ్యర్థి యశస్విని ఝాన్సీ రెడ్డి నామినేషన్ కార్యక్రమానికి పార్టీ శ్రేణులు భారీ ఎత్తున తరలి వెళ్లారు. సభకు వెళ్లే వాహనాలకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు కాంగ్రెస్ పాలన కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నారని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో పాలకుర్తి గడ్డపై బీఆర్ఎస్ తగిన గుణపాఠం చెప్పాలన్నారు. కేసీఆర్ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వివరించాలని కోరారు. కాంగ్రెస్ అభ్యర్థి హనుమండ్ల యశస్విని ఝాన్సీ రెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు రంగు మురళి, బీసు హరికృష్ణ, పూర్ణచందర్, శ్రీరాం జగదీష్, జగ్గా నాయక్, పొడిశెట్టి సైదులు, గద్దల ఉప్పలయ్య, చిలుక దేవేంద్ర, చిలుక సంపత్, ధర్మారపు వెంకన్న, సుంకరి అంజయ్య, సుంకరి రమేష్, చెరుకు యాకయ్య తదితరులు తరలి వెళ్లారు.






# ఓటు వేయకపోతే స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలు

# హరించుకుపోతాయి



**మహబూబాబాద్ (నేటి ఫోకస్‌న్యూస్)-నవంబర్ 09:**

ఓటు హక్కు వినియోగించుకోకపోతే స్వేచ్ఛ స్వాతంత్ర్యాలు హరించుకుపోతాయని ప్రజాస్వామ్యంలో వ్యక్తిగత స్వేచ్ఛను కోల్పోతామని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ శశాంక తెలిపారు. జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ కేసముద్రం మండలంలో విస్తృతంగా పర్యటించి పోలింగ్ కేంద్రాల వసతుల కల్పన పర్యవేక్షణతో పాటుగా భారత ఎన్నికల సంఘం ఆదేశానుసారం ఓటరు చైతన్యం అవగాహన కార్యక్రమంలో భాగంగా స్వీప్ ప్రచార కార్యక్రమంలో పాల్గొని యువతను ఉత్తేజపరిచారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ మాట్లాడుతూ ఓటు హక్కు వినియోగించుకోవడం అనేది జన్మ హక్కుల భావించాలన్నారు. ఓటు హక్కు వినియోగించుకోకపోతే వ్యక్తిగత భావ స్వేచ్ఛను విడనాడినట్లేనని ప్రజాస్వామ్యంలో విలువ కోల్పోతామన్నారు. ఓటు హక్కు అనేది రాజ్యాంగం కల్పించిన గొప్ప వరమని అంది వచ్చిన అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ మార్పు అనేది యువతనుండే మొదలవ్వాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. మతాలు కులాలు వర్గాలు భాషలు ఎన్నైనా భావం ఒకటేనని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలన్నారు. మనదేశంలో 141 కోట్ల జనాభా ఉందన్నారు అందులో కేవలం 60 శాతం మాత్రమే ఓటు నమోదు అయితున్నదని ఇది యువత ఆలోచించవలసిన విషయం అన్నారు. ఎన్నికలలో సరైన నాయకుడు ని ఎన్నుకునే హక్కు యువతకే ఉందని ఆ రీతిలో విశ్లేషణ చేయాలన్నారు. బావి భారత పౌరులని అమూల్యమైన ఉజ్వల భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. తాత్కాలిక తాయిలాలకు అత్యంత విలువైన ఓటు హక్కును విక్రయించుకోరాదని ప్రలోభాలకు లొంగిపోరాదని ఒత్తిడికి గురికారాదని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. అనంతరం జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి ఆధ్వర్యంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 80 సంవత్సరములు దాటిన వయవృద్ధులు దివ్యంగులు తో మాట్లాడి వారి సమస్యలను ప్రత్యక్షంగా అడిగి తెలుసుకున్నారు. సమస్యలపై తక్షణం స్పందిస్తామని సమస్యలు ఉంటే తెలపాలని అన్నారు. తెలంగాణ సాంస్కృతిక సారధులు ఓటు హక్కు పొందటం వినియోగించుకోవడం వంటి పలు అంశాలపై పాటలు పాడి యువతను ఆలోచింపజేశారు.



అంతకుముందు మండలంలోని బేరువాడ , కాట్రపల్లి గ్రామాలలో పోలింగ్ కేంద్రాలలో ఓటర్లకు కల్పిస్తున్న సౌకర్యాలపై కలెక్టర్ స్వయంగా పరిశీలించారు ర్యాంపు నిర్మాణాల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ వీల్ చైర్ వచ్చి వెళ్లేలా ర్యాంపులు ఉండాలని తెలియజేశారు పోలింగ్ కేంద్రాలలో ఏర్పాటు చేస్తున్న లైటింగ్ సౌకర్యాలను పరిశీలిస్తూ త్రీపిన్స్ సౌకర్యం కల్పించాలన్నారు వెబ్ కాస్టింగ్ నిర్వహణ కొరకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయనున్నామన్నారు. ఈ కార్యక్రమంలో స్వీప్ నోడల్ అధికారి సన్యాసయ్య జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని వరలక్ష్మి కేసముద్రం తాసిల్దార్ దామోదర్ ఎంపీడీవో రవీందర్ సిడిపిఓ డెబోరా అంగన్వాడి సిబ్బంది కేసముద్రం కలవల గ్రామాల కళాశాల విద్యార్థిని విద్యార్థులు దివ్యాంగులు వయవృద్ధులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రతిపక్షాల మాయమాటలు నమ్మి మోసపోవద్దు

### - మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

**దేవరుప్పుల (నేటి ఫోకస్ న్యూస్) నవంబర్ 09:**

పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఎన్ని కల ప్రచారంలో దూసుకెళ్తున్నారు. గురువారం దేవరుప్పుల మండల కేంద్రంలో ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా దేవరుప్పులలోని కొత్తవాడలో కలియ తిరుగుతూ..అక్కడి ప్రజల కష్ట సుఖాలను అడిగి తెలుసుకున్నారు. సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. గతంలో ఎన్నడూ జరుగనంత అభివృద్ధి బీఆర్ఎస్ పాలనలో జరిగిందన్నారు. పోరాడి సాధించుకున్న తెలంగాణను సీఎం కేసీఆర్ అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారు. అందుకు నిదర్శనం కేంద్ర ప్రభుత్వం అనేక అవార్డులు, రివార్డులు అందజేయమేనన్నారు. ఎన్నికల సమయంలో మాయ మాటలతో వస్తున్న కాంగ్రెస్, బీజేపీల మాటలు నమ్మొద్దన్నారు. చేస్తున్న అభివృద్ధిని చూసి మరోసారి బీఆర్ఎస్ పార్టీని ఆశీర్వదించాలని, తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.

# ఆయుర్వేద వైద్య శిబిరానికి

# మంచి స్పందన

## వైద్యాధికారి పానుగంటి జాన్సన్..




**అమ్రాబాద్ (నేటి ఫోకస్‌న్యూస్)-నవంబర్ 9**

మండలంలోని మొలకమామిడి గ్రామంలో నిర్వహించబడిన ఆయుర్వేద వైద్య శిబిరం నందు 126 మందిని పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగిందని మన్ననూర్ ఆయుర్వేద వైద్యాధికారి పానుగంటి జాన్సన్ తెలిపారు. ఈ యొక్క వైద్య శిబిరం నందు 71 మంది స్త్రీలు, 55 మంది పురుషులను పరీక్షించడం జరిగింది. ఈ శిబిరంలో ఫార్మసిస్ట్ గోవింద్, ఎం ఎల్ పి హెచ్ ప్రసన్న, ఎం ఎల్ పి హెచ్ సునీత, ఆశ వర్కర్ రాములమ్మ మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

